అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 16 డిసెంబర్ 2024 పేజీలు : 04

# రాయలసీమ ఉద్యమ వికాసంలో కవులపాత్ర కీలకం

## రాయలసీమ మహాకవిసమ్మేళనంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి వెల్లడి



అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాత వార్త బ్యూరో)

రాయలసీమ ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవులు, కళాకారులు క్రియాశీలకమై ఉద్యమ వికాసంలో కీలక పాత్ర పోషించాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కలకాశాలలో జరిగిన రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిథి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి.. పేర్కొన్నారు. రాయలసీమ రత్నాలు పేరున నూటానలభై మంది వివిధ రంగాల రాయలసీమ ప్రముఖులపై సాగిన కవిసమ్మేళనంలో ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా కవులు పాల్గొని రాయల సీమ ప్రముఖులపై కవితాగానం చేసారు.ప్రారంభ సమావేశంలో అతిధిలుగా విచ్చేసిన జలసాధన సమితి అధ్యక్షుడు రామకుమార్ మాట్లాడుతూ అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలలో కీలమైన హంద్రీనీవా కాలువల నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రీహిత ప్రముఖ రచయిత బండి నారాయణ స్వామి మాట్లాడుతూ సమైఖ్యాధ్ర మత్తులో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని సీమ సాహిత్యరంగంలో మరింత చలనం రావాలని కోరారు. ప్రముఖ రచయిత శాంతి నారాయణ మాట్లాడుతూ సీమ జీవితంలోని సంక్లిష్టతలను కవులు రచయితలు మరింత పదునుగా రికార్డు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక అరుణ్, రత్నం, మానవత అమరనాథరెడ్డి, లోచర్ల విజయభాస్కరరెడ్డి , ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. మల్లెల నరసింహ మూర్తి గారి మాకు నదికావాలి పుస్తకాన్ని, కడప రామాంజినేయులు గారి సద్దకంకి పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకార్థంకంగా జరిగిన ఈ కవిసమ్మేళనంలో భాగంగా రాయలసీమ జీవితం ఉట్టి పడేలా చిత్రకళా ప్రదర్శన కూడా కొనసాగింది. కవిసమ్మేళనంలో ఏలూరు యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, కల్లూరు ఆనందరావు, దామోదరరెడ్డి, నబీరసూల్ తదితర సీనియర్ కవులు పాల్గొన్నారు. కవులందరినీ ఘనంగా సత్కారం చేసారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కార్యక్రమం సమన్వయం చేసారు. వేదిక సభ్యులు రవికుమార్, నిర్మల, లోకన్న, నాగేశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి..

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

### - తెలుగు భాషాభివృద్ధికి మన వంతు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్









పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, తదితరులు , మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్ , మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, బహుమతులు అందచేస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మన ఊరు, మన రాష్ట్రం, మన భాషపైన ప్రతి ఒక్కరికి అభిమానం వుండాలని తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో దానాల్లో గొప్పదానం ప్రాణదానమన్నారు. మనం సహజంగా ఆకలిగా వున్న వ్యక్తికి అన్నం పెడితే మనం సంపాదించిన డబ్బు నుండి వస్తుంది కాబట్టి దానిని మరలా సంపాదించుకోవచ్చని విద్యాదానం మనకు తెలిసినది ఒకరికి చెబితే వారు దాన్ని నేర్చుకుని అభివృద్ధి చెంది దాని వల్ల పోగొట్టుకునేది ఏమి వుండదన్నారు. అదేవిధంగా ప్రాణాన్ని పోగొట్టుకుంటే అది మరలా తిరిగి రాలేదని దాని తరువాత మిగిలేది ఎవరికి కూడా ఏమి తెలియదని అలా దానాల్లో ప్రాణదానం చాలా గొప్ప విషయమన్నారు. ఒక లక్ష్యం కోసం ప్రాణాన్ని త్యాగం చేస్తే వారిని మహాత్ములుగా పిలువబడతారన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ లాంటివారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినిలు



పాల్గొన్న అధికారులు

ఆంధ్ర రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణ ప్రతి ఒక్క ఆంధ్రుడు గుర్తించుకోవాల్సిన విషయమన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్దేశ్యంతో ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయనను గుర్తుంచుకోవడం కోసం ఆయన పేరున పొట్టి శ్రీరాములు జిల్లాను ఏర్పాటు చేసుకోవడం గర్వించతగ్గ విషయమన్నారు. మనం వివిధ భాషలు నేర్చుకున్నా కూడా మన పిల్లలకు బావితరాల వారికి తెలుగు మాట్లాడడం, వ్రాయడం నేర్పించాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని వాటి గొప్పతనాన్ని నలుమూలల వ్యాప్తి చెందే విధంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన ఊరు, మన రాష్ట్రం, మన భాషపైన ప్రతి ఒక్కరికి అభిమానం వుండాలని అదేవిధంగా వాటిని అభివృద్ధి చెందినందుకు మనవంతు కృషి చేయాలన్నారు. ఆ విధంగా చేస్తేనే పొట్టి శ్రీరాములుకు ఆత్మశాంతి కలుగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మనందరం దేనినైనా సాధించాలనే దృఢ సంకల్పం వుంటే దేనినైనా సాధించవచ్చని అందుకు పొట్టి శ్రీరాములు నిదర్శనమన్నారు.

ఆంధ్ర రాష్ట్రం కోసం దాదాపు 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి తాను ఆత్మార్పణ చేసుకుని మనకు అంతరాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. భారతదేశం స్వాతంత్రం వచ్చిన తరువాత వివిధ భాషలు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని మన తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆయన త్యాగం వల్ల మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు మహాత్మాగాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలుస్తూ వారితో పలు ఉద్యమాల్లో పాల్గొని తెలుగు జీవితాన్ని కూడా అనుభవించి మనకు విజయాలను అందించారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం వుందన్నారు. విద్యార్థులు చదువులో గమ్యాన్ని చేరుటకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని లెక్క చేయకుండా ముందుకు సాగాలని మీరు అనుకున్న లక్ష్యాలను గమ్యాన్ని చేరేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా అనంతపురం, శింగనమల బిసి కాలేజ్ హాస్టల్ విద్యార్థినిలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వారికి జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఒ ఏ.మలోల, కలెక్టర్ కార్యాలయం ఏఒ అలెగ్జాండర్, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ డిడి సుభాషిని, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, ఐసిడిఎస్ ఏపిడి వనజా అక్కమ్మ, కలెక్టర్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతులు ఎక్కడా నష్టపోకూడదు

### - మీకున్న పదవులతో బాధ్యతాయుతంగా పని చేయండి
### - సాగునీటి సంఘం నూతన సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత



ఎంపికైన నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

చెరువుల కింద రైతులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పంటలు సాగు చేస్తుంటారని, ఏ క ఆరణం చేత కూడా వారు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సాగునీటి సంఘం నూతన సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. గ్రామాల్లో ఎక్కడా గొడవలు లేకుండా అంతా ఏకగ్రీవంగా గెలవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా సాగునీటి సంఘం విధులు ఏంటి, వారు ఏం చేయాలన్న దానిపై అవగాహన పెంచుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతిచెరువుకు నీరందించాలన్నది మా లక్ష్యం అని, వచ్చిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆయకట్టు రైతులకు ఏ సమస్య వచ్చినా మీరు ముందుండి పరిష్కరించాలన్నారు. వీటిలో ఎక్కడా రాజకీయాలకు తావివ్వద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు రామగిరి మండలం దుబ్బార్లపల్లిలో 55 లక్షల ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో నాయకులు, గ్రామస్తులతో కలసి రోడ్ల నాణ్యతను చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చూస్తారని అన్నారు.

# అంగరంగ వైభవంగా అంజన్న స్వామి రథోత్సవం



,శ్రీ ఆంజనేయ స్వామి రథాన్ని లాగు తున్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,



ఉత్సవ విగ్రహాలను మోసుకెళ్తున్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు

మడకశిర టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని జిల్లెడగుంట గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని టీటీడీబోర్డు మెంబర్. ఎమ్మెల్యే రాజు, సతీమణి ఉమాదేవి , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి. భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి, ఉత్సవ విగ్రహా లను పల్లకిలో రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోలాహలం మధ్య శ్రీ ఆంజనేయ స్వామి రథాన్ని దేవా లయం నుంచి తూర్పు వైపు భక్తులు లాగారు. రథోత్సవం జరుగుతున్న సమయం లో శ్రీ ఆంజనేయ స్వామి. అంజన్న స్వా మి అంటూ నామస్మ రణతో గ్రామం అంత మార్మోగింది. ఆల యం నుండి రోడ్డులో గల కొద్ది వరకు లాగారు. అంతకు ముందు ఆల యానికి చేరుకున్న భక్తులు నైవేద్యం తయారు చేసి స్వామి వారికి పూజలు చేసి మొ క్కులు చెల్లించుకున్నారు. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు,అర్బన్ సీఐ , రాగిరి రామయ్య, రూరల్ సీఐ రాజ కుమార్ ,పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరస గౌడ్, ఈఓ నరసింహారాజు, సర్పంచ్ రామాంజనే యులు దేవాలయం కమిటీ మెంబర్లు వీణ. నాగసు ధా రత్నమ్మ, రంగమ్మ నాయక్, జయరాం స్వామి , మండల కన్వీనర్ లక్ష్మి నారా యణ, నాయకులు, కార్యకర్తలు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు ,

# 24 ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించిన సాయి కృష్ణ దంపతులు

### ఉచిత సాముహిక వివాహాలు పేదలకు ఎంతో మంచి కార్యక్రమం - సాముహిక వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి - 24 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు





ఉచిత సామూహిక వివాహ కార్యక్రమంలో వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు: డిసెంబర్ 15 ప్రభాతవార్త

పేదలు తమ కుటుంబంలో వివాహాలు చేయాలంటే ఎంతో ఖరు చ్చతో కూడు కున్న వ్యవహారమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. కొత్త చెరువు మండలం పరిధిలో ఆదివారం చెన్నకేశవ పురంలో (ఇండ్ల వెంకటం పల్లి) శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు 24 జంటలకు ఉచిత సామూహిక వివాహ మహోత్సవాన్ని సాయి కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీమంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, నేటి సమాజంలో వివాహాలు చేయడం ప్రతి కుటుంబానికి ఎంతో ఖర్చు భారంతో కూడుకున్న వ్యవహారం అన్నారు. ప్రతి పేద కుటుంబం కూడా తమ బిడ్డలకు ఘనంగా వివాహాలు చేయాలని కోరుకొంటున్నారు. ఆ సంకల్పంతో ప్రతి అడ బిడ్డకు ఎంతో సాంప్రదాయ పదంగా ఘనంగా వివాహాలు జరిపించి అత్తవారింటికి పంపించాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు .ఇలాంటి తరుణంలో బిడ్డల తల్లి దండ్రులు ఖర్చుకు కూడా వెనకాడకుండా వివాహాలు జరిపించడం వల్ల నేడు ఎన్నో కుటుంబాలు అప్పుల్లో కూలిపోయి ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు .అలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశ్యంతో సాయి కృష్ణ దంపతులు ముందుకు వచ్చి సామూహిక వివాహాలను జరిపించాలని అనుకో వడం ఎంతో మంచి పరిణామం అన్నారు .అలాంటి వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. గతం లో ఉమ్మడి కుటుంబాలు కలసి మెలసి ఉన్న ప్పుడు అతి తక్కువ ఖర్చుతో వివాహాలు జరిపించేవారని నేడు అలాంటి పరిస్థితి లేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సామూహిక వివాహాలను సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం



అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటా నికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్ పి వి.రత్న

పుట్టపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం తెలుగు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా ఎస్ పివి.రత్న పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లాఎస్పి వి.రత్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాము లు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, 1952 డిసెంబర్ 15న ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు పొట్టి శ్రీరాము లు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. మహాత్మా గాంధీజీ చేపట్టిన ఉద్యమాల ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ కోసం ఆయన చేపట్టిన పోరాటం చరిత్రలో నిలిచిపో యిందన్నారు. . 58 రోజుల పాటు దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 న తన ప్రాణాలను పొ ట్టి శ్రీరాములు త్యాగం చేశారని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజల ఆకాం క్షలను గుర్తించి 1953లో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్.పి వివరించారు. పొట్టి శ్రీరా ములు తెలుగు ప్రజల కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించు కోవాలని ఎస్ పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ,ఎ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు , ఆర్ఐ వలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలి

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)

ప్రతీ ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని వాహన చోదకులను పోలీస్ అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు.





వాహన తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యాలు

